International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.7, Issue-4 April, 2020
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

# కోనార్లు చెప్పిన కథలు మరియు చేనేత వృత్తి వారి వెతలు

Dr.V.K.T.MAHALAKSHMI , TELUGU LECTURER
S.G.A.GOVT DEGREE COLLEGE, YELLAMANCHILI.

తెలుగులో జానపద విజ్ఞానం శాఖోపశాఖలుగా విస్తరించింది. వాటిలో జానపద సాహిత్యం ఒకటి. జానపద గేయాలు, జానపద కథలు, సామెతలు, పొడుపు కథలు మొదలైనవి ఈ కోవకు చెందుతాయి. ఒక వైపు ఆస్థాన సాహిత్యం రాజాస్థానాలలో నీరాజనాలు అందుకుంటుంటే, మరోవైపు సామాన్య జనుల కళాత్సృష్ట జానపద సాహిత్య ఆవిర్భావానికి మూలమైంది.

ఆస్థానం సాహిత్యం సంస్కృత సాహిత్యాన్ని అనుసరించింది, అనువదించింది. వాస్తవికతను విస్మరించి ఊహల లోకాలలో విహరించింది. తద్విరుద్ధంగా జానపదులు తమ జీవన విధానాన్ని జానపద సాహిత్యంలో ప్రతిఫలింప చేశారు, విశాల విశ్వమే జానపద సాహిత్యానికి ప్రేరణ అయ్యిది. చుట్టూ ఉన్న ప్రకృతి, పశుపక్ష్యాదులు, వృత్తిలో ఉపయోగపడే వస్తువులు ఇవన్నీ ఈ సాహిత్యంలో చోటు చేసుకున్నాయి. నిత్యజీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలు, సుఖదుఃఖాలు, వివిధ మనోభావాలు ఇలా సమకాలీన మానవ జీవితానికి జానపద సాహిత్యం పెద్ద పీట వేసింది. మానవ జాతి మూలాలు, సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, పండుగలు పబ్బాలు, వేడుకలు వినోదాలు, అన్నింటికీ జానపద సాహిత్యం వేదిక అయ్యిది. ఈ సాహిత్యం చదివినప్పుడు ఇది మనది అనే భావం కలుగుతుంది.

పురాణాలను ఇతి వృత్తంగా గ్రహించినా, అందులోని పాత్రలకు మానవ లక్షణాలను ఆపాదించడం, జానపద సాహిత్యం లో సహజమైన అంశం. దైవాంశ సంభూతుడైన వ్యక్తి తో తాము కలసి జీవించామని తలచుకుని మురిసిపోతారు జానపదులు.

" అక్కడ పుట్టిన చివురు కొమ్మైన చేవ" అన్నట్లుగా ఇందులో ప్రతి ప్రక్రియ దేనికదే ప్రత్యేకమైనప్పటికీ తెలుగువారికి కథలంటే ఒకింత మక్కువ ఎక్కువనే చెప్పాలి .తాము విన్న వాటికి, కన్న వాటికి కల్పనలు జోడించి అపారమైన కథా సాహిత్యాన్ని సృష్టించిన కథా ప్రియులెందరో ఉన్నారు.

జానపద సాహిత్యం లో విస్తృతమైన పరిశోధనలు జరిగినప్పటికీ , గేయ సాహిత్యం మీద జరిగినంత పరిశోధన కథాసాహిత్యం మీద జరగలేదని చెప్పుకోవచ్చు.

"తెలుగులో జానపద కథలు వందల కొద్దీ వేల కొద్దీ ఉన్నాయి. కానీ జరిగిన కృషి చాలా తక్కువ. అన్ని ప్రదేశాల్లో పర్యటించి, కథలను సేకరించి ప్రకటించిన వారెవ్వరూలేరు". [ఆంధ్రుల జానపద విజ్ఞానం, డా.ఆర్.వి.యస్ సుందరం పుట: 153]

క్షేత్ర పర్యటన చేసి సేకరించిన కొన్ని జానపద కథలను పరిచయం చేయడమే ఈ వ్యాస ఉద్దేశం. నేను ఈ వ్యాసంలో కోనార్లు (గొల్లలు) చెప్పిన కొన్ని కథలను, మరియు చేనేత వృత్తి వారికి సంబంధించిన కథలను పరిచయం చేస్తున్నాను . అయితే కథల్ని పరిచయం చేయడమే ఈ వ్యాస ఉద్దేశం కాబట్టి, వారి కులానికి సంబంధించి ఇతర శాఖలను గూర్చిన వివరాలు ఇక్కడ పొందు పరచటం లేదు.

విశాఖపట్నం జిల్లా చోడవరం గ్రామంలో క్షేత్ర పర్యటన చేసి కొన్ని గొల్ల వారి కథలను సేకరించటం జరిగింది. గొల్లల్లో చాలా రకాల వాళ్ళు ఉన్నారు [ఉదా:ఎర్ర గొల్లలు, బోయ గొల్లలు, పూజ గొల్లలు, ముద్ర గొల్లలు,పాల

తప్పించుకుని, అంతలోనే పెద్దవాడై ఆలమందలను మళ్లించుకునేటోడు . అప్పుడే బసవ దేవుడు పుట్టేడు. అప్పుడు కిట్ట పరమాత్మ బసవ దేవుడితో ఈ బారి కాసి ఇంటికెళ్తే నీకు ఐదు జతల తాళాలు చేయిందును. మూడు కుందెలు ముందు చేయిందును. ఆరు చిల్లుల కుందెలు ఎనక చేయిందును అన్నాడు . ఆ బసవ దేవుడి కొమ్ములకు దివిటీలు కట్టినాడు. విషపు గాలి మీదకు వదిలినాడు. కొమ్ములు కాల లేదు. ఆకాశమంత అగ్గి పుట్టి ఆ విష గాలిని చంపేసినాది".

ఆ బసవ దేవుడినే "తోడి పెద్దు" అంటారు. ఈ ప్రాంత వాసులు భోగి రోజు పుట్టిన పెయ్యిని విశాఖ జిల్లా సింహాచలం క్షేత్రంలో కొలువైన సింహాద్రి అప్పన్నకి సమర్పిస్తారు. పండుగ సమయంలో తోడి పెద్దుకి పూజలు చేస్తారు. [ తోటి అన్న పదానికి సూర్యరాయాంధ్ర నిఘంటువు లో శుభం మేలు అనే అర్థాలున్నాయి]

<u>కృష్ణుడి పెళ్లి</u>

కృష్ణుడు గోవర్ధనగిరిని ఎత్తిన కథ అందరికీ తెలిసినదే . దేవేంద్రుడునకి రేపల్లె వాసులు ప్రతి ఏటా వైభవంగా పూజలు నిర్వహించేవారు. ఓసారి కృష్ణుడు రేపల్లె వాసులను ఒప్పించి ఇంద్రునికి బదులు గోవులకు పూజలు చేయించాడు. దీంతో కోపంతో రగిలిపోయిన ఇంద్రుడు ఆ ప్రాంతంలో కుండపోత వర్షాలను కురిపించాడు. అప్పుడు కృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని తన చిటికెన వేలితో ఎత్తి ప్రజలను, గోవులను దాని కింద ఉంచి రక్షించాడు.. దాదాపు 7 రోజుల పాటు భీకర ప్రళయాన్ని సృష్టించిన ఇంద్రుడు, చివరికి కృష్ణుడి గొప్పతనాన్ని తెలుసుకొని తన ఓటమిని అంగీకరిం చాడు, అలా గోప జనులను, గోవులను కాపాడిన శ్రీకృష్ణుడు గోవిందుడు, గిరిధారి అనే నామాలతో ప్రసిద్ధి చెందాడు.

ఇంచుమించు ఇదే కథని జానపదులు కొంత మార్చి, సరి కొత్త కథని సృష్టించుకున్నారు.

"పూర్వం ఇంద్రుడు అనే రాజు గొల్లల్ని పాలించేవోడు. గోవుల పాలన్నీ తనకే ఇమ్మని పీడించే వోడు . పాలు పట్టుకు రాక పోతే రాళ్లు పెట్టి కొట్టేవోడు ఇంద్రుడు. మన గోవుల పాలు ఆడికియ్యటమేంటని కృష్ణుడు ఇంద్రుడితో యుద్ధానికి దిగినాడు .ఇంద్రుడు రాళ్లతో కొట్టించినాడు. చివరికి కృష్ణుడు యుద్ధమాడి ఇంద్రుని జయించాక రేపల్లె వారు కృష్ణుడి ఈరత్వాన్ని మెచ్చుకుని ఇంటి కొక పిల్లనిచ్చి ఓ సంద కాడ కృష్ణుడికి పెళ్లి చేసినారు. వాళ్లే పదారు వేల మంది గోపికలు. అయితే ఈ పెళ్లి జరపడానికి వచ్చింది నారదుడు. నాకో పిల్ల నివ్వ రాదా? పెళ్లి చేసుకుందును అని నారదుడు కిష్ణుడిని అడిగాడు. కిష్ణుడు నేనే పిల్ల పక్కన లేనో అక్కడ కూచోమన్నాడు. నారదుడు ఇంటింటికి తిరిగినాడు. ఎక్కడ చూసినా అన్ని చోట్లా కిష్ణుడే .అప్పుడు నారదుడు" ఇందులేక అందు లేక ఎందేని సందేహం లేక సూది మొన మోపటానికి ఎలితి లేకుండా ఉన్న ఆ కిట్ట పరమాత్మని మనం ఎక్కడ జయించగల మని నారదుడు అలసిపోయి కూచున్నాడు". ఈ పై రెండు కథలు నాకు చెప్పిన వారు విశాఖ జిల్లా చోడవరం గ్రామ నివాసి " దేవర రాము నాయుడు గారు".

**<u>చేనేత వృత్తి వారి కథలు</u>**

ఆంధ్రుల జానపద విజ్ఞానం లో ఆర్వీయస్ సుందరం గారు కళలే అయినప్పటికీ వస్తువు లేనిదే పని జరగని వాటిని వస్తు సంస్కృతి లో చేర్చాలని పేర్కొన్నారు. దీన్ని పరిగణలోకి తీసుకుంటే చేనేత పని వస్తు సంస్కృతి విభాగానికి చెందుతుంది.

గొల్లలు మొదలగు వారు ] చోడవరం పరిసర ప్రాంతాల్లో గొల్లలు తాము "కోనార్ల "మని చెప్పుకుంటారు. కోన "అనే పదానికి సూర్యరాయాంధ్ర నిఘంటువులో " గో సమూహం" అనే అర్థం ఉంది. తమిళనాడు ప్రాంతంలో కొనార్లు ఉన్నారు. పశుపోషణ వారి ప్రధాన వృత్తి. గొల్లలు తాము కృష్ణుడి వంశస్థులమని చెప్పుకుంటారు. గోపాల అను సంస్కృ తపదమే " గొల్ల" అని చరిత్ర కారుడు హెచ్, ఎ. stuart అభిప్రాయ పడ్డారు. గోల్లల సాహిత్యమంతా కృష్ణుడి చరిత్రతో ముడిపడి ఉంటుంది.

<u>కోనారికి దక్కని వరం</u>

" ఓ కోనారి అడవిలో ఆవుల్ని పెట్టుకుని కాలచ్ఛేపం చేత్తుండగా, బగమంతుడొచ్చి " కోనారే! కోనారే! రోజులెలా గడుతున్నాయని" అడిగినాడు. అతడు ఆలమందలను చూపి ఈ పిల్లల దయవల్ల బానే గడుతున్నాయన్నాడు . సరేనని బయలెల్లి పోయినాడు బగమంతుడు. మర్నాడు బగమంతుడొచ్చి "కోనారే! కోనారే! రోజులెలా గడుతున్నాయని" అడిగాడు. ఈ పిల్లల దయవల్ల బానే గడుతున్నాయన్నాడు. మూడోనాడు బగమంతుడు వరమియ్యడానికొచ్చినాడు. కోనారి నిద్రలోకి జారుకున్నాడు. అక్కడొక పులి మాటేసి కూకుంది . బగమంతుడు కోనారే! అని పిలిచాడు. పులి ఊ ..ఊ..ఊ.. అని మూడు చుట్లు బదులిచ్చింది . నీకు పొద్దు పొద్దుల లేచినప్పటికి ఏడు పడ్డల సత్తు విచ్చానన్నాడు బగమంతుడు. {పడ్డ=వయసులో ఉన్న అవునైన, గేదెనైన పడ్డ అంటారు.] ఆ వరం అందుకుని పులి పసి గట్టేసి అందరి మీదకి బయలెల్ల బోయింది. ఇసయం తెలిసిన బగమంతుడు కోనారికిచ్చిన వరం నువ్వు లాక్కున్నావా? జంతువు కింత బలముంటే దేశాన్ని తినేత్తాదని, దానిముక్కు పట్టుకుని బండరాయి మీద పామాడు. అందుకే పులికి పసి లేదు.
ఎమ్మటే కోనారిని ఎనక్కి తిరిగి చూడకుండా పరిగెత్తమన్నాడు బగమంతుడు. కోనారి పరిగెడుతూ పరిగెడుతూ పుట్టలో పడినాడు. తిరిగి లేచి పరిగెడుతూ ఎనక్కి తిరిగి చూసినాడు. పుట్టలోంచి పుట్టుకొచ్చిన మేకలు, గొర్రెలు కోనారి ఎంటడ్డాయి. కోనారి అప్పటి నుండి ఆటి తోటే ఉన్నాడు".

కృష్ణుడు గోపాలకుడు . కృష్ణుడి వంశానికి చెందిన వారిగా చెప్పుకునే కోనార్లు, గోపాలకులు కాకుండా మేకలను,గొర్రెలను మేపటానికి గల కారణాన్ని వివరించే కథ ఇది, తమ పూర్వికులు ఆదమరపుగా ఉండటం వల్ల, పైగా భగవంతుడి మాట పెడచెవిని పెట్టి వెనక్కి తిరిగి చూడటం వల్లే గోవులకు బదులు మేకలు,గొర్రెలు తమ పాలపడ్డాయని వారి నమ్మకం.

<u>**ఆలమందకో పక్క ఎలితి**</u>

కిష్టుడు పొన్న చెట్టెక్కి పిల్లన గర్ర పట్టి గోవుల్ని కాచాడు. శాలకి తోలుకొచ్చేపాటికి దారిలో ఓ ఆవు ఎంగిలాకు ముట్టుకుంది.కిష్టుడు ఆ ఆవుని కాలితో డొక్కలో తన్నినాడు. అందుకే ఆవుకి ఎంత తిన్నా ఓ పక్క ఎలితి. [ సహజంగా ఆవు ఎంత తిన్నా కుడి వైపు డొక్క లోపలికే ఉంటుంది ] ఈ పై రెండు కథలు నాకు చెప్పిన వారు విశాఖ జిల్లా చోడవరం లో నివసించే గొర్రెల కాపరి "జోగా సింహాచలం గారు'.

<u>బసవ దేముని పుట్టుక</u>

"పూర్వం కిట్ట పరమాత్మ ఆలమందల్ని అయిదు కోనల్లో మేపెటోడు. చివర్లో చీకటి కోనుండేది. అందులో రోక్షస శత్తులుండేవి. నాగ శేషులుండేవి . పులులు సింహాలు లాంటి జంతువులుం డేవి. అన్నిటికన్నా ముఖ్యం విష గాలి. ఆ కోనలో పెద్ద విష గాలి పుట్టేసి ఆలమందల వెంటడి తరిమేది. ఆలమందలు ఎటు పొతే అటు తిరగ్గొట్టేసి పడదోసి చంపేది. అప్పుడు కిట్ట పరమాత్మ అప్పటికప్పుడే చిన్నవాడై గాలికి దొరక్కుండా

పూర్వ కాలం నుండి నేత పనిని వృత్తిగా చేపట్టిన వారు ఉన్నారు. పూర్వం నేత పనిలో ఎంతో నైపుణ్యం కనబరిచే కళాకారులు ఉన్నారనేది ఇది జగ మెరిగిన సత్యం. అగ్గిపెట్టెలో సైతం పట్టే చీరలు నేసి దేశ విదేశీయుల మెప్పు పొందిన ఘనత వీరిది .

"కాకతీయుల కాలములో ఎన్ని విధములగు వస్త్రాలు సిద్ధమవుతుండేవో పాల్కురికి సోమనాధుని వివరణ చూచిన ఆశ్చర్యము కలుగును.

వెంజా వళియు, జయ రంజియు, మంచు
పుంజంబు, మణి పట్టు ,భూ తిలకంబు,
శ్రీ వన్నియయు, మహీచీని , చీనియును
భావజ తిలకంబు, పచ్చని పట్టు,
రాయ శేఖరమును, రాయ వల్లభము,
వాయు మేఘము, గజ వాళంబు,గండ
పడము, గావులు, సరి పట్టును, హంస
పడియు, వీణావళి, పల్లడ దట్టి,
వారణాసియు, జీకు వాయు, కెందొగరు,
గౌరిగనయమును, క్షీరోదకంబు
పట్టును, రత్నంబు పట్టును, సంకు
పట్టును, మరకత పట్టు, పొంబట్టు
నెర పట్టు, వెలిపట్టు .నేత్రంబు పట్టు,
మరి తవ రాజంబు , మాందోళరవియు"

ఇంకా 20 విధాల బట్టల పేర్లను తెలిపినాడు."[ఆంధ్రుల సాంఘిక చరిత్ర సురవరం ప్రతాప రెడ్డి పుట:30-31]

చేనేత వస్త్రాలను నేసేవారిని శాలీలంటారు. వీరిలో పద్మశాలీలు ,పట్టు శాలీలు, దేవాంగులు అనే తేడాలు ఉన్నాయి. ఇంకా ఇతర పేర్లతో కూడా పిలవబడుతున్నారు. కొందరు తాము సేనాపతులమని పేర్కొంటారు. వ్యాపారుల ప్రమేయంతో చేనేత పనివారి స్థితిగతులు తలకిందులయ్యాయి. దీనికి సంబంధించిన ఒక కథ.

<u>కండెను విడిచి వెళ్ళిన లక్ష్మి:-</u>

"ఒకరోజు ఒక సేనాపతి మగ్గం ముందు కూర్చుని పని చేస్తున్నాడు. ఇంతలో అతని భార్య వచ్చి మధ్యాహ్న సమయం అయిందని భోజనానికి పిలిచింది. దారం పూర్తయ్యాక వస్తానని చెప్పాడు . ఆ కండె మీద లక్ష్మీదేవి కూర్చుంది. ఆమె అనుగ్రహం వల్ల దారం ఎంతకీ తరగడం లేదు. అతని భార్య పదేపదే భోజనానికి రమ్మని పిలుస్తుంది. అతడు దారం తరగటం లేదని ఆ కండె మీద ఒక్క దెబ్బ వేసాడు, ఆ దెబ్బకి ఆ కండె దగ్గరలో ఉన్న కిటికీ లోంచి ఎగిరి [చేనేత పని వారు గాలి కోసం తమ మగ్గానికి సమాంతరంగా కిటికీలు ఏర్పాటు చేసుకుంటారు] పక్కనున్న షావుకారు గల్లా పెట్టెలో పడింది. అప్పటి నుంచి సేనాపతుల లక్ష్మి షావుకారులను చేరింది" .

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.7, Issue-4 April, 2020
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

కష్టం వీరిది , లాభపడేది షావుకారు. తమ బతుకులు తలకిందులవ్వటానికి కారణాలు ప్రత్యక్షంగా కనిపిస్తున్నా, ఆ పెద్దమనుషులను గూర్చి పెదవి విప్పకుండా తమ పేదరికానికి తమ నిర్లక్ష్యమే కారణమని చెప్పుకోవటం, కర్మ సిద్ధాంతాన్ని నమ్మటం ఈ కథలో గమనించదగ్గ అంశం.

వారి పూజలకు సంబంధించిన కథ :-

దారాన్ని వారు ఎంత పవిత్రంగా భావిస్తారో తెలియజేసే కథ ఇది. వీరు కార్తీక పౌర్ణమి కి చాలా నిష్ఠ గా పూజలు చేస్తారు. గౌరమ్మని ,చంద్రుడిని పూజిస్తారు. దేవునికి బూరెలు నైవేద్యంగా సమర్పిస్తారు. అవి వండే సమయంలో ఎవరితో మాట్లాడకుండా నోటికి గుడ్డ కట్టుకుని నిష్ఠగా వండుతారు. ఆ ప్రసాదాన్ని ఎవరికీ పెట్టకుండా కుటుంబ సభ్యులు మాత్రమే తింటారు. వివాహితులైన కుమార్తెలకు కూడా ఆ ప్రసాదాన్ని పంచక పోవటం విశేషం.

**నూలు తోరం కథ**

ఒక ఊరిలో ఒక సేనాపతి కి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. ఆ పిల్లలు ఒక రోజు అడవిలోకి ఆడుకోవటానికి వెళ్లారు. అక్కడ కొందరు పిల్లలు మర్రి కాయలు, మర్రి ఆకులు, నూలుతోరం ఒక చోట పెట్టి పూజ చేస్తున్నారు. ఏం చేస్తున్నారని సేనాపతి పిల్లలు అక్కడ ఉన్న పిల్లల్ని అడిగారు. డబ్బులేక మర్రి కాయలు పెట్టి పున్నమి నోము నోస్తున్నామని , ఆ పూజ చేసి నూలు తోరాలు చేతికి కట్టుకుంటామని చెప్పారు పిల్లలు. సేనాపతి పిల్లలు ఇంటికి వచ్చి తల్లికి ఈ విషయం చెప్పారు. తల్లి పున్నమి నోము నోచింది. వారి ఇంట లక్ష్మి నిలిచింది. ఆడపిల్లలిద్దరికీ మంచి సంబంధాలు చూసి వివాహాలు చేశారు. ధనం ఎక్కువయ్యేకొద్దీ, తల్లికి గర్వం పెరిగింది. డబ్బులు లేనప్పుడు నూలు తోరాలు కట్టుకున్నాను. బంగారం ఉండగా ఈ తోరం ఎందుకని అ తల్లి దాన్ని విసిరేసింది . అది వెళ్లి ఎండిపోయిన కాకరకాయ చెట్టు మీద పడింది. చెట్టు చిగురించింది. పచ్చని సంసారం ఎండిపోయింది. తిండికి గతిలేని స్థితిలో ఆ కాకరకాయలు తీసుకెళ్లి ఒక షావుకారు కి అమ్మాడు కొడుకు. ఆ కాయల్లో వజ్రవైఢూర్యాలు ఉన్నాయి. అది చూసిన షావుకారు ఆ కాయలు ఎప్పుడూ తనకే అమ్మాలని పురమాయించాడు. ఒకరోజు తల్లి తన కొడుకుని స్థితి మంతురాలయినా కూతురు దగ్గరకు పంపింది. తమ పేదరికాన్ని గూర్చి ఆమెకు చెప్పమంది. ఆ అమ్మాయి పుట్టింటి వారి దుస్థితి విని బాధపడింది .తమ్ముడికి వజ్రవైడూర్యాలు మూట కట్టి ఇచ్చింది. ఒక కర్రను వజ్రవైడూర్యాలతో నింపి ఇచ్చింది. దూరాభారం వెళ్లాల్సిన తమ్ముడికి అన్నం మూట అందించింది .ఇంటికి వస్తూ ఆ పిల్లవాడు ఒక చెరువు గట్టున ఆగాడు . అన్నం తినటం కోసం వజ్రాల మూట పక్కన పెట్టుకుని అన్నం మూట విప్పాడు. ఇంతలో చెరువులోని కెరటాలు "నోచిన వారికి ఫలం నోయని వారికి ఎందుకని " వజ్రాల మూట తీసుకెళ్లి పోయాయి. కొందరు పశువుల కాపరులు వచ్చి " నోచిన వారికి ఫలం నోయని వారికి ఎందుకని" ఆ కర్రను పట్టుకెళ్ళి పోయారు. వారి పేదరికం అలాగే ఉంది. తల్లి మరోసారి మరో కూతురురి దగ్గరకు కొడుకుని పంపింది . అక్క కుటుంబ పరిస్థితులు తమ్ముడిని అడిగి తెలుసుకుంది. అమ్మ పూజ చేస్తుందా? అని ఆరా అడిగింది . చేయటం లేదని తెలుసుకుంది. ఆమె ఆ నోము నోచి తమ్ముడికి ప్రసాదం మూటగట్టి, నూలుతోరం చేతికిచ్చి పంపింది. అన్నం మూట కట్టి ఇచ్చింది. తమ్ముడు పూర్వపు చెరువు దగ్గర ఆగాడు. చెరువులోని కెరటాలు పూర్వపు వజ్రవైడూర్యాలు మూట తెచ్చి తమ్ముడు ముందు పెట్టాయి. తల్లి గర్వం పోయింది. ఆమె నూలు తోరం చేతికి కట్టుకుంది . వాళ్ల పేదరికం తొలగిపోయింది".

ఈ కథలో నూలు తోరం గొప్పతనం తెలియజేయబడింది. వీరు నూలు తోరాన్ని చాలా పవిత్రంగా భావిస్తారు. కొందరు చేతికి కట్టు కున్న తోరాన్ని అరటిపండు లో పెట్టి ఆవుకి తినిపిస్తారు. మరికొందరు మైల తగలకుండా తోరాన్ని వచ్చే ఏడాదికి దాస్తారు.

ఈ రెండు కథల్లోనూ ఒక సామ్యం ఉంది. వృత్తిపట్ల అశ్రద్ధ తగదని, తమ వృత్తికి మూలాధార మైన దారాన్ని పవిత్రంగా భావించాలనే భావం ప్రధానంగా కనిపిస్తుంది. వీరు పేదరికంతో బాధపడటం, షావుకారు లాభ పడటం ఈ రెండు కథలలోనూ సామాన్యమైన అంశం.

వీరి కులానికి సంబంధించిన ఒక సామెత ఉంది .వీరు తమ కుల పెద్దను "పెద్ద సేనాపతి" అంటారు. దాన్నుంచి పుట్టిన సామెత. " ఎవడికి వాడే పెద్ద సేనాపతి". ముందు తరాలలో ఈ కులంలో అందరికీ చేనేత పని వచ్చు . కాబట్టి ఎవడికి వాడే గొప్పవాడు అనే అర్థంలో ఈ సామెతను ఉపయోగించి ఉండవచ్చు. లేదా కుల పెద్ద తో అభిప్రాయభేదాలు వచ్చినప్పుడు ఈ సామెత పుట్టి ఉండవచ్చు.

ఈ పై రెండు కథలను వారికి సంబంధించిన మరెన్నో విశేషాలను నాకు తెలియ చేసిన వారు తూర్పు గోదావరి జిల్లా కాకినాడ దగ్గరలోని గొల్లప్రోలు గ్రామానికి చెందిన " ఒగ్గు రత్నం" గారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడ దగ్గరలో ఉన్న ఉప్పాడ గ్రామానికి చెందిన "ఒగ్గు వీర వెంకట సత్య లక్ష్మీ కుమారి" గారు.

నొర్ర పూడి రాజన్న గారిచే ప్రచురితమైన "శ్రీ భావన ఋషి చరితము "లోని సమాచారం ప్రకారం :-
వీరి వంశానికి ఆది పురుషుడు భ్రుగు మహర్షి . ఈ మహర్షికి ధాత, ధాతకు మృకండుడు, మృకండుడికి , మార్కండేయుడు జన్మించారు. మార్కండేయుడు శివ కృప వల్ల చిరాయువు గా జీవించాడు. ప్రళయం సంభవించినా మార్కండేయుడు జీవించే ఉన్నాడు . విష్ణు మూర్తి ఆదేశం మేరకు బ్రహ్మ మరలా సృష్టి ప్రారంభించాడు.

అప్పట్లో దేవతలు మంత్ర వస్త్రాలు ధరించే వారు. భూలోకంలో మానవులు ఆకులలములతో తమ మానాలు కాపాడుకునే వారు . ఒకసారి శివుడు మంత్ర వస్త్రధారులైన దేవతలను చూసి నవ్వాడు. బ్రహ్మదేవుడు జీవుల్ని సృష్టించాడు కానీ, వస్త్రాలు సృష్టించ లేదన్నాడు. బ్రహ్మ ఒక దివ్య పురుషుని సృష్టించి మార్కండేయుడు చేసే యజ్ఞంలో వస్త్ర కల్పన చేయుటకు పుట్ట మన్నాడు. మార్కండేయుడు యజ్ఞం చేయగా, ఆ యజ్ఞగుండం నుండి పంచవుటి, భావనాఋషి అను ఇద్దరు దివ్య పురుషులు జన్మించారు. విష్ణువు ఆ పుత్రులకు తన నాభి కమల మందున్న పద్మ తంతువులను తీసి ఇచ్చి దానితో వస్త్ర నిర్మాణం చేయమన్నాడు . అన్నగారైన పంచవుటి ఆ బాధ్యత తమ్ముడైన భావనాఋషిని నిర్వర్తించమని చెప్పి తపస్సు చేసుకోవటానికి వెళ్ళిపోయాడు. భావన ఋషి పద్మ తంతువుల తో వస్త్రాలు తయారు చేశాడు. "పద్మ తంతువుల తో వస్త్రాలు తయారు చేసినవారు కాబట్టి పద్మశాలీలు అయ్యారు".

భావనాఋషి సూర్య పుత్రిక అయిన భద్రావతి ని వివాహం చేసుకున్నాడు. వారికి నూటొక్క మంది పుత్రులు జన్మించారు. వస్త్ర సృష్టి విద్యను కాళువాసురుడనే రాక్షసుడు మాయచే అపహరించాడు. ఈశ్వరుని దయవల్ల భావనారుషి అతని కుమారులు యుద్ధం చేసి కాళువాసురుని హతమార్చారు. "యుద్ధ నైపుణ్యం కలిగి ఆహవములలో సైన్యాధి పత్యం వహించుట చేత వారు సేనాపతులు అయ్యారు".

వీటి సేకరణలో చాలా కష్టం ఉన్నమాట వాస్తవం. అయితే కష్టాన్ని ఇష్టంతో అధిగమిస్తే, త్రికరణశుద్ధిగా ప్రయత్నిస్తే, ఎంతో విలువైన జానపద సాహిత్య సంపదను వెలికి తీయగలం. ఒక్క చోడవరం లోనే చాలా

కోనార్ల కుటుంబాలు ఉన్నా వారి చరిత్రకు సంబంధించిన వివరాలు తెలిసిన వృద్ధులు ఒకరిద్దరు మాత్రమే ఉన్నారు. వారి తదనంతరం ఈ సంపద కాలగర్భంలో కలిసిపోతుందనటంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే నేను వీటి సేకరణకు వెళ్ళినప్పుడు వాళ్ల ఇళ్లల్లోని వారే ఈ కథలు మాకు తెలియవు అన్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

ఉపయుక్త గ్రంథాలు

1.ఆంధ్రుల జానపదవిజ్ఞానం డా. ఆర్.వి.యస్.సుందరం.
2. ఆంధ్రుల సాంఘిక చరిత్ర సురవరం ప్రతాప రెడ్డి
3.శ్రీ భావన ఋషి చరితము నొర్ర రాజన్న